శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## లాంచనంగా 4వ ఏడాది వాలంటీర్లకు వందనం కార్యక్రమం



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త** అవినీతి రహితంగా,ఎటువంటి వివక్షకు తావులేకుండా పారదర్శకంగా ప్రజల ముంగిటకే పాలన తీసుకుని రవాలనే గొప్ప లక్ష్యంతో ప్రభుత్వం గ్రామ,వార్డు వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేసిందని,ప్రజలకు సత్వర,మెరుగైన సేవలు అందించడంలో వాలంటీర్ల పనితీరు అభినందనీయమని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ పేర్కొన్నారు.గురువారం ఉదయం గుంటూరు జిల్లాలోని పిరంగిపురం నుండి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి 4వ ఏడాది వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించగా,నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కణ ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ హరినారాయణన్,అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు వారధిగా ఉంటూ సేవలందిస్తున్న వాలంటీర్ల పనితీరు అభినందనీయమన్నా రు.వాలంటీర్లను సత్కరించాలనే గొప్ప ఉద్దేశంతో సీఎం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని,ఇందులో భాగంగా ఉత్తమ సేవలందించిన వాలంటీర్లను గుర్తించి వారికి సేవామిత్ర,సేవారత్న,సేవావజ్ర పురస్కారాలు సత్కరిస్తున్నట్లు చెప్పారు.జిల్లాలో 12517మందికి సేవామిత్ర పురస్కారం కింద ఒక్కొక్కరికి 15వేలు,225మందికి సేవారత్న పురస్కారం కింద ఒక్కొక్కరికి 30వేలు,41మందికి సేవావజ్ర పురస్కారం కింద ఒక్కొక్కరికి 45వేల రూపాయలు నగదు బహుమతి,ప్రశంసాపత్రం,శాలువా,మెడల్‌తో సత్కరించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ స్రవంతి,విజయడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,డిఆర్డిఏ పిడి సాంబశివారెడ్డి,అడిషనల్ కమిషనర్ శర్మద,అధికారులు,వాలంటీర్లు పాల్గొన్నారు.

## సుందరీకరణ పనులు వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త** మేయర్ స్రవంతిజయవర్ధన్ నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని కెవిఆర్ పెంట్రోల్ బంక్ కూడలి వద్ద జరుగుతున్న నగర సుందరీకరణ పనులను అధికారులతో మేయర్ స్రవంతి జయవర్ధన్ పరిశీలించారు.గురువారం 36వ డివిజన్ ఇంచార్జి పిండి సురేష్ కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర సుందరీకరణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి సహాయ సహకారాలతో నగరంలోని అన్ని డివైడర్స్‌తో వాటర్ పౌంటీన్స్,ప్లాంటేషన్,పేయింటింగ్,రిపేర్ వర్క్స్ అన్ని ఇప్పటికే పూర్తి చేయడం జరిగిందన్నారు.మరో 3కోట్ల రూపాయలతో పనులు వివిధ దశల్లో జరుగుతున్నాయని పేర్కొన్నారు.వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని మేయర్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకులుజ్యో తి, మస్తానమ్మ,తిరుపతి,నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

## కోనలో రధస్తపమికి పూర్తయిన ఏర్పాట్లు





**పెంచలకోన(రాపూరు),ఫిబ్రవరి15ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శుక్రవారం రధసప్తమి పర్వదినానికి సంబందించి శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి సప్తవాహన సేవలకు సంబందించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.విజయ సాగర్ బాబు గురువారం తెలిపారు. రథసప్తమి సందర్భంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం, ప్రత్యేక పూలాంగి సేవ నిర్వహిస్తామన్నారు. ఉదయం 6 గంటలకు సూర్యప్రభ వాహన సేవ,8 గంటలకు శేష వాహన సేవ, 10 గంటలకు సింహ వాహన సేవ, మద్యాహ్నం 12 గంటలకు బంగారు గరుడ వాహన సేవ, 2 గంటలకు స్వామి వారి చక్రతళ్వార్‌కు పుష్కరిణిలో చక్రస్నానం, సాయంత్రం4 గంటలకు బంగారు హనుమంత వాహన సేవ, సాయంత్రం 6 గంటలకు అశ్వ వాహన సేవ, రాత్రి 8 గంటలకుచంద్రప్రభ వాహన సేవ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనిస్వామి వారికి నిర్వహిస్తున్న సప్త వాహన సేవలను తిలకించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. ఇప్పటికే వాహన సేవలకు సంబందించిన స్వామి వారి అన్ని వాహనాలను శుభ్రపరిచి ఉత్సవాలకు సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు.ఈయన వెంట దేవాస్థానం ఎఇ వినోద్ తదితరులున్నారు.

## అధికారంలోకి వచ్చిన మూడునెలల్లో రోడ్లు పూర్తిచేస్తా



**నెల్లూరు ఫిబ్రవరి 15, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన మూడునెలల్లోనే నగరంలోని రోడ్లన్నీ పూర్తిగా వేస్తానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ హామీఇచ్చాడు. గురువారం నగరంలోని 48వ డివిజన్లో బాబుషూర్యిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. గతంలో నగరంలో ఎన్టీఎన్‌రోడ్లు వేసేందుకు సుమారు రూ.712కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నాడు. ఈ డివిజన్లలో నివసించే వారు చిన్నచిన్న కూలీపనులు చేసుకుంటూ జీవిస్తున్నారని తెలిపాడు. వీరందరూ ఆర్ధిక పరిస్ధితి మెరుగుపరచాల్సిన బాధ్యత ప్రభుత్వందేనన్నాడు. అలాగే వారి వృత్తికి ఉపయోగపడే పరికరాలు అందచేసి వారిని ఆదుకోవాలన్నాడు. నిరుపేదలందరూ ఆర్ధికంగా ఎదగాలన్నదే చంద్రబాబు ఆలోచనన్నాడు. చంద్రబాబు సీఎంగా వస్తానే పేదలు ఆర్ధికంగా వారిని కేర్ తీసుకుంటాటన్నాడు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాక అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తిష్ట ఛండాలిని అవతారంలో అమ్మవారం



**వింజమూరు,ఫిబ్రవరి 15,ప్రభాతవార్త** : వింజమూరు ప్రసన్నారెడి నగర్‌లోని అయ్యప్ప ఆలయంలో దేవీన వరాత్రుల్లో భాగంగా గురువారం శ్యామలా దేవి ఉత్తిష్ట ఛండాలిని అవ తారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి అబిషేకాలు, హోమాలు, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు సాయి స్వామి అమ్మవారికి హోమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

# టీటీడీ నుండి వంద దేవాలయాలకు నిధులు మంజూరు చేయించా



**మనుబోలు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో వంద దేవాలయాలకు టీటీడీ నిధులు మంజూరు చేయించానని సర్వేపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. మండలంలోని పిడూరు గ్రామంలో గురువారం ఆ గ్రామ వైకాపా నేత, మాజీ సర్పంచ్ మన్నెమాల సాయి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పిడూరు మిట్ట దళితవాడలో నూతన శ్రీరామ దేవాలయం నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన దేవస్థాన ప్రారంబోత్సవం, విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొనేందుకు అవకాశం కల్పించిన సాయిమోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన సంకల్పసిద్ది దేవాలయం నిర్మించడం అభినందనీయమని అన్నారు. గురువారం అంతా ఆద్యాత్మిక కార్యక్రమాలకు కేటాయించి దేవాలయాల ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాలుపంచుకున్నట్లు తెలిపారు. ఈ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొనడం అధృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం దళిత కాలనీల్లో దేవాలయాలకు నిధులు మంజూరు చేస్తుందని తెలిపారు. భగవంతుడికి పేద, ధనిక వ్యత్యాసం ఉండదని, దేవుడు అందరికి సమానమేనని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి శ్రీరాముని ఆశీస్సులు ఉండాలని ప్రార్ధించారు. శ్రీరాముని ఆశీస్సులు కోసం వస్తే దేవుడి విగ్రహం అందించిన సాయి మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సాయిమోహన్‌రెడ్డి గ్రామంలో ఇప్పటికే విశ్వనాధుని దేవాలయం, లేదాటమ్మ దేవాలయం, రామాలయం నిర్మించడంలో కీలక పాత్ర పోషించాడని వివరించారు. దేవాలయ నిర్మాణానికి సహకరించిన మంత్రి గోవర్ధన్‌రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని దేవాలయ దాత మన్నెమాల సాయిమోహన్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. మంత్రికి సాయిమోహన్‌రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ నూతన ఆలయ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం విశేషం. ఈ సందర్భంగా 300 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, వైస్ ఎంపీపీలు తిక్కవరపు వెంకటరమణారెడ్డి, గుండాల చందన, వైకాపా మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మనుబోలు ఉప సర్పంచ్ కటివేటి చంద్రశేఖర్‌రెడ్డి, నెట్‌క్యాప్ డైరక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్, సొసైటీ డైరక్టర్ బొమ్మిరెడ్డి మధురెడ్డి, ఉప్పలపాటి రామసుబ్బానాయుడు, మన్నెమాల నిరంజన్‌రెడ్డి, ఎం.వెంకయ్య, సోషల్ మీడియా ఇన్‌ఛార్జీ గుంజి రమేష్, వైకాపా నాయకులు మల్లిఖార్జున్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, గుండాల ఆదినారాయణ, కొండురు ఉప సర్పంచ్ ఆవుల తులసీరామ్ యాదవ్, అధికార ప్రతినిధి దాసరి మహేంద్రవర్మ పాల్గొన్నారు.

# కళ్యాణ్‌రెడ్డి కృషితో మైపాడు రోడ్డుకు మహర్ధశ- ఆదాల



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి15, ప్రభాతవార్త** దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి కృషితో మైపాడు రోడ్డుకు మహర్ధశ పట్టిందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం డెవిస్‌పేటయగర్ల సెంటర్ల వద్ద మైపాడు నూతన రోడ్డుకు శంకుస్థాపన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, నగర మేయర్ స్రవంతితో కలిసి ఆయన శంకుస్థాపన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఎన్నో సంవత్సరాల కల దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి కృషితో నేటికి నెరవేరిందన్నారు. రూ.48కోట్ల సెంట్రల్ గవర్నమెంట్ నిధులతో 46 అడుగుల విస్తారమైన రోడ్డు మార్గం ఏర్పడటం ద్వారా మండలంలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న భూమి ధరలు పెరుగుతాయన్నారు. రోడ్డు విస్తరణ పనులకు కళ్యాణ్‌రెడ్డి కృషితో పాటు డిఆర్‌డీఓ గుండ్రా సతీష్‌రెడ్డి సహకారం ఉందన్నారు. రాష్ట్రంలో ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి కృషితో కేంద్రంలో తన శ్రమతో రోడ్డు మార్గ విస్తరణ పనులు జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కోవూరు నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు రజితకు మార్‌రెడ్డి, కోడూరు కమలాకర్‌రెడ్డి, జొన్నవాడ ఆలయ చైర్మన్ మవులూరు శ్రీనివాసులురెడ్డి,జడ్పీవైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మీ, పలు శాఖల అధికా రులు,వివిధ గ్రామాల వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఇచ్చిన ప్రతి హామి నెరవేర్చిన ఘనత జగనన్నదే

**చేజర్ల ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాద్యతలు స్వీకరించనప్పటి నుండి ప్రజలకు ఇచ్చిన హామిలన్ని 99 శాతం నెరవేర్చారని ఆత్మకూరు ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్‌రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా మండలంలోని ఆదూరుపల్లి గ్రామంలో గురువారం విజయిభవ యాత్ర నిర్వహించారు. యాత్రకు ప్రజాప్రతినిధులు,నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి మ్యానిపెస్టోలో చెప్పిన ప్రతి హామిని నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అని తెలిపారు. సంక్షేమం అభివృద్ధితోపాటు రాష్ట్రంలో జనరంజకపాలన నిర్వహిస్తున్నారని అన్నారు.అలాగే ఆదూరుపల్లిలో 8 లక్షలతో నిర్మించిన సైడు కాలువలను ఎంఎల్ఏ ప్రారంభించారు. అలాగే నూతనంగా నిర్మించిన సచివాలయం,రైతు భరోసాకేంద్రం,విలేజి హెల్త్ కేంద్రంను ప్రారంభించారు.వైఎస్ఆర్ జలకళ పదకం ద్వారా బోర్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో మరోక అవకాశం ముఖ్యమంత్రికి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు పీర్ల పార్ధసారది, ఎంపిపి తూమాటి విజయ్‌బాస్కర్‌రెడ్డి,సొసైటీ అద్యక్షులు బూదళ్ళ వీరరాఘవరెడ్డి,మాజీ ఎంపిపి అన్నలూరు శ్రీనివాసులనాయుడు,వైఎస్ఆర్ పార్టీ సీనియర్‌నాయకులు కొమ్మి సిద్దుల నాయుడు, పూనూరు గంగాధర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరనాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పార్టీ ప్రతిష్టకు కృషి చేస్తా..రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి



నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగమైన సేవాదళ్ రాష్ట్ర కమిటీలోకి నెల్లూరు రూరల్ నియోజ కవర్గానికి చెందిన పలువురు నాయకులకు ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆశీస్సులతో నియమించారు. రూరల్ నియోజకవర్గంలోని 20వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ఇన్‌ఛార్జీ ఇరుకలల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్ రావు శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్)ను రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శిగా పార్టీ అధిష్టానం నియమించింది. అదే విధంగా 27వ డివిజన్‌కు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఏ.వినోద్ కుమార్‌రెడ్డిని రాష్ట్ర సేవాదళ్ జాయింట్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ నేపధ్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు, ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాక ర్‌రెడ్డిని రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి రావు శ్రీనివాసరావు(ఆర్ఎస్ఆర్)గురువారం ఎంపీ ఆదాల కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృజ్ఞతలు తెలిపారు. క్లష్టర్-2 వైస్ ప్రెసిడెంట్ దువ్వూరు భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రటరీ పెరుమాళ్ళ పద్మజ యాదవ్, జిల్లా మహిళా విభాగం సెక్రటరీ పోతురాజు, రమాదేవి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిర్చి క్వింటాల్1కి రూ.25వేలు ధర ఇవ్వండి



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** మండలంలోని మిర్చిరైతులు తమకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతున్నారు.కనీసం క్వింటాల్ 1కిరూ.25వేలుకి పైగా ధర కల్పించాలని కోరుతున్నారు.లేకుంటే నష్టాల బాట పట్టాల్సివస్తుందని ఆవేదన చెందుతున్నారు. మండలంలోని చుండి,వలేటివారి పాలెం ,కలవళ్ల,నలదలపూరు,శాఖవరం, కొండసముద్రం,కూనిపాలెం,పోకూరు తదితర గ్రామాల్లో సూమరు 2వేల ఎకరాల్లో మిర్చి పంట వేశారు. కౌలు,దుక్కి,ఎరువులు,నారు,నీరు,నాటు, పురుగు మందులు,కూలీలు తదితర ఖర్చులుకుగానూ ఎకరాకి సుమారు రూ.2 నుంచి రూ.3లక్షలుదాకా వెచ్చించారు.అనేక చీడపీడలను ఎదిరించి మిర్చి పంటను సాగు చేస్తున్నారు.ఈ నేపద్యంలో కి ్వంటాల్‌కి గత ఏడాది రూ.16నుంచి 18వేల దాకా ధర పలికింది.అయినా అసల్లు రాలేదు. ఈ ఏడాది కూలీ రేట్లుతోపాటు ఇతరత్రా ఖర్చులు విపరీతంగా పెరిగాయి. కనీసం రూ.25వేలు మద్దతు ధర కలి ్పంచాలని రైతు సలహాసంఘం నేత అనుమోలు లక్ష్మినరసింహంతోపాటు పలువురు రైతులు కోరుతున్నారు.

# అరమరికలకు స్వస్తి చెప్పాలి...కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలి !



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** అరమరికలకు స్వస్తి చెప్పి కావలి నియోజకవర్గంలో టిడిపి నేత కావ్య కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణలు పిలుపునిచ్చారు. నెల్లూరులోని టిడిపి కావలి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నివాసంలో గురువారం కావలి నియోజకవర్గంలోని ముఖ్యనేతలతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ ముగ్గురు నేతలు మాట్లాడారు. ఎలాంటి అశ్రద్ద లేకుండా ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా కార్యకర్తలు, నాయకులు శ్రమించి ఒకేతాటిపై నిలబడి కావ్య కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరారు. పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, గ్రూపులు కూడా లేవని ఇకపై కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రంలో చంద్రబాబునాయుడుని,కావలిలో కావ్య కృష్ణారెడ్డిని గెలిపించుకోవాలన్నారు. త్వరలో నిర్వహించనున్న సభలు, సమావేశాలకు సంబంధించి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి, మాజీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, మాలేపాటి రవీంద్రనాయుడు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, టిడిపి నేతలు బొట్లగుంట శ్రీహరినాయుడు, పోతుగంటి అలేఖ్య, జ్యోతిబాబురావు, బీద గిరిధర్, ఆవుల రామకృష్ణ, కావలి పట్టణంలోని టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జులు తదితరులు పాల్గొన్నారు.

## కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అసమర్ధత వల్లే తుమ్మలపెంట రోడ్డు దుస్థితి



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్లక్ష్యం, అసమర్ధత,అవినీతి దోపిడీ విధానాల వల్లే తుమ్మలపెంట రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. కావలి ముసునూరులోని కావ్య నివాసానికి గురువారం తుమ్మలపెంట పంచాయతీ, అన్నగారిపాళెం పంచాయతీ గ్రామాల ప్రజలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కావ్య మాట్లాడారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే తుమ్మలపెంట రోడ్డును నిర్మిస్తానన్నారు. ప్రభుత్వ నిధుల కోసం వేచిచూడకుండా తన సొంత నిధులతో తుమ్మలపెంట రోడ్డును నిర్మిస్తానన్నారు. ఈ రోడ్డు సక్రమంగా లేకపోవడంతో ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకున్నాయన్నారు. ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి కమీషన్ల కక్కుర్తితో తుమ్మలపెంట రోడ్డు ఈ దుస్థితికి చేరిందన్నారు. ప్రతి గ్రామంలో సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కావలిలో తనను గెలిపించాలన్నారు. రానున్న చంద్రబాబు పాలనలో వున్న పథకాలతో పాటు భవిష్యత్ గ్యారెంటీ హామీలను కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, రాష్ట్ర మత్స్యకార సాధికార సమితి సభ్యులు సోమయ్యగారి రమణ, మాజీ వైస్ ఎంపిపి శ్రీనుబాబు, వాయిల శ్రీనివాసులు, యూనిట్ ఇన్‌చార్జ్ చెంచంగారి శ్రీనివాసులు,మస్తాన్, సురేష్‌గౌడ్,కనకయ్య, తాతా శివ, తిరుపతి, చిట్టిబాబు, పులి సుధాకర్, రమేష్, పరమేశ్వరరావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ ప్రశాంత్ వివాహ వేడుకలకు ప్రముఖుల హాజరు



**వింజమూరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త :** వింజమూరు లోని ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టం కె.మాశిలామణి కుమారుడు డాక్టర్ ప్రశాంత్-స్నేహ వివాహ వేడుకలకు ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్థానిక ఎస్‌వి కన్వెన్షన్ హాల్లో జరిగిన వివాహానికి ఉదయగిరి నియోజకవర్గ వైఎస్‌ఆర్‌సిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జడ్పీ చైర్మెన్ పి.చెంచలబాబు యాదవ్, జడ్పీటిసి సభ్యులు గణపం బాలకృష్ణారెడ్డి, వైసిపియువనాయకులు మేకపాటి అభినవరెడ్డి, మాజీ ఎంపిపి గణపం కృష్ణకిరణ్‌రెడ్డి, సొసైటీ చైర్మెన్ మలిరెడ్డి విజయకుమార్‌రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, మాజీ కన్వీనర్ గొ ంగటి రఘునాధరెడ్డి, షేక్ ఖాజావలి, కోడూరు నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## భూమిని ఆక్రమించుకొని బెదిరిస్తున్నారు



**వింజమూరు ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త :** వింజమూరు మండలం ఊటుకూరుకు చెందిన గంజిబోయిన యమునారావ్ తన తండ్రిపేరున ఉన్న 1.98సెంట్లు భూమిని గ్రామానికి చెందిన భూస్వామి ఆక్రమించుకొని బెదిరిస్తున్నాడని రెవెన్యూ అధికారులు న్యాయం చేయాలని యమునా రావ్ ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తన తండ్రికి 1.98ఎకరాల భూమిని మంజూరు చేసిందని తన తండ్రి 2006లో చనిపోగా 2012లో అగ్రిమెంట్ చేసినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి తన భూమి తనకు దక్కకుండా భూస్వామి అడ్డుపడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం మంజూరు చేసిన అన్ని పత్రాలు తనవద్ద ఉన్నాయని విచారణ పేరుతో కాలయాపన చేస్తూ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారే తప్ప తనకు న్యాయం చేయలేదన్నారు. తాను నిరుపేద రజక కుటుంబానికి చెందిన వాడినని రెక్కాడితేకాని డొక్కాడని పరిస్థితి తన కుటుంబానిదని అధికారులు ఇలా కార్యాలయం చుట్టూ తిప్పుకుంటే తాను జీవనోపాదిని కోల్పోయి బిక్షాటన చేయాల్సి న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయకుంటే కార్యాలయం ఎదుట ఆత్మహత్య చేసుకోవాల్సి వస్తుందని ఆయన వేదన వ్యక్తం చేశారు.

## ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా



**నెల్లూరు ఫిబ్రవరి 15, ప్రభాతవార్త-వైద్యం :** చంద్రబాబునాయుడు పవన్‌కళ్యాణ్‌లతో మాట్లాడి ఆటోడ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హామీఇచ్చాడు. గురువారం ఒక్కడే ఒంటరిగా కార్యక్రమంలో భాగంగా 33వరోజు ఆటోడ్రైవర్లతో ఆత్మీయ సమావేశాన్ని శ్రీధర్‌రెడ్డి నిర్వహించాడు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వం, జగన్ ఒకచేత్తో పదిరూపాయలు ఇచ్చి, మరోచేత్తో రూ.100 లాక్కుంటున్నాడు. ఆటోడ్రైవర్లకు కూపొందించిన మేనిఫెస్టో రూరల్‌లో అమలు అయ్యేలా చేస్తానని ఆయన వారికి హామీఇచ్చాడు.

# జనసేనలో యువత భారీగా చేరిక



**నెల్లూరు,ఫిబ్రవరి15 ప్రభాతవార్త-విద్య :** నెల్లూరు రూరల్ జన సైనికుడు ప్రసన్న ఆధ్వర్యంలో గురువారం యువత పెద్ద ఎత్తున జనసేన పార్టీలో చేరారు. ఆపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పార్టీ కండువా కప్పి పార్టీలోనికి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు రా ష్ట్రంలో యువత మెత్తం తమ పార్టీ అధినేత పవన్‌కళా ్యణ్ వెంటే నడిచేందుకు సిద్దంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నచ్చినేడు రూరల్ ప్రాంతంలోని యువత తమ పారీ ్టలోపెద్ద సంఖ్యలో చేరటం సంతోషదాయకమన్నారు. గతంలో జిల్లాలో 10కి 10 ఎమ్మెల్యే,2ఎంపీ స్థానాలను కైవశం చేసుకున్న వైకాపా పరిస్థితి ప్రస్తుతం ఖాళీ అయిపోయిందని ఎద్దేవా చేశారు. అన్ని స్థానాల్లో నిలబడేందుకు అభ్యర్ధులు కూడా దొరకని స్థితి వస్తుందన్నారు. ప్రజాగ్రహానికి గురైన రాజ్యాలు మనగలిగినట్టు చరిత్రలో లేదని, వచ్చే ఎన్నికల తరు వాత వైకాపా ఉందదన్నారు. ఎన్నికల హామీలను అమలు చేయకుండా యువతను, ప్రజలను ము ఖ్యమం త్రి జగన్‌మోహన్‌రెడ్డి దగా చేశారన్నారు. రేపటి తరాన్ని, రాష్ట్రాన్ని కాపాడాలంటే జనసేన-తెలుగుదేశంల ప్రభుత్వం అదికారంలోకి రావాలని , ప్రజలు తమకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రసన్న, సిద్దు, రాజేష్, దిలీప్, లోకేష్, దినేష్, అనుదీప్,ప్రేమ్, కిషోర్, తదితరులు

# స్వర్ణాంధ్రాగా తయారవ్వాలంటే చంద్రబాబు సీఎం కావాలి



**నెల్లూరు ఫిబ్రవరి 15, ప్రభాతవార్త-వైద్యం :** ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారవ్వాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని తెలుగుదేశం పార్టీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి అన్నారు. గురువారం నగరంలోని జీపీఆర్ కళ్యాణమండపంలో మైఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ అనే కార్యక్రమాన్ని గిరిధర్‌రెడ్డి నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి రాష్ట్రంలోని అన్నిరంగాలు వెనుకబడిపోయాయని అన్నాడు. రాష్ట్రంలోని యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కావాలన్నా టీడీపీ అధికారంలోకి రావాలని గిరిధర్‌రెడ్డి తెలిపాడు. యువత మొదటి ఓటును తెలుగుదేశం పార్టీ జనసేనల కూటమికి వేయాలని ఆయన విజ్ఞప్తిచేశాడు. రాష్ట్ర సీఎంగా చంద్రబాబుని, రూరల్ ఎమ్మెల్యేగా కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే మీ అమూల్యమైన ఓటును యువత చేతుల్లోనే ఉందని, అది జగమెరిగిన సత్యమన్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుయువత కార్యదర్శి వడ్లమూరి రమేష్, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, కాకర్ల తిరుమలనాయుడు, షేక్ అల్లాబక్షు, రూరల్ మహిళా అధ్యక్షురాలు వనజారెడ్డి, నూకరాజు మదన్‌కుమార్‌రెడ్డి, నస్నం శ్రీనివాసులు, గీతాకృష్ణ, కాకుపల్లి శివకుమార్, పందిపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు అందించే ప్రక్రియ వేగవంతం చేయండి



**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త :** జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు అందించే ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరినా రాయణన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ చాంబర్లో జర్నలిస్టుల హౌసింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ నెల్లూరు అర్బన్,రూరల్ మండలాల్లో అర్హులైన వారికోసం జర్నలిస్టు కమిటీ సభ్యులతో కలిసి వారంరోజుల్లో అనువైన స్థలం గుర్తించాలని,నెల్లూరు ఆర్డిఓను ఆదేశించారు.నెల్లూరు నగరం మినహా కావలి, కందుకూరు,ఆత్మకూరు,నెల్లూరు డివిజన్లోని ఇళ్లస్థలాల కోసం భూమి సిద్ధంగా ఉన్నందున అర్హులను గుర్తించి వారి జాబితాను ఇన్చార్జి మంత్రి ఆమోదం తీసుకుని స్థలాలు పంపిణీకిచర్యలు చేపట్టాలని సమాచారశాఖఅధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో ఆర్డిఓ మలోల,కమిటీ సభ్యులు సిహెచ్.మస్తాన్‌రెడ్డి,వెంకటేశ్వర్లు,జిల్లా సమాచార శాఖ డిడి.సదారావు తదితరులు పాల్గొన్నారు.

## చినరాముడుపాళెం, చినపట్టపుపాళెం వైసిపి నాయకులు టిడిపిలో చేరిక



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం చినపట్టపుపాళెం, చినరాముడుపాళెం గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు భారీగా టిడిపిలో చేరారు. వారికి టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కావ్య కృష్ణారెడ్డి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గురువారం కావ్య నివాసానికి వారంతా తరలివచ్చి టిడిపి పార్టీలో చేరారు. అందరిని ఆప్యాయతగా పేరుపేరున పలకరించారు. రానున్న ఎన్నికలలో చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా, తనను కావలి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. మత్స్యకార నేతలు పాల్గొన్నారు.

# బిఎల్‌ఒలతో సమీక్షా సమావేశం



**వింజమూరు ,ఫిబ్రవరి15,ప్రభాతవార్త :** వింజమూరు తహసిల్దార్ కార్యాలయంలో గురువారం ఓటరు జాబితాపై బిఎల్‌ఒలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా తహసిల్దార్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ రాబోయేఎన్నికలకు ప్రతి ఒక్కరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. ఫారం-6,7,8 ల గురించి ప్రతి ఒక్కటి క్షుణ్ణంగా పరిశీలించి విచారించాలన్నారు. ఫారాలు సకాలంలో ఇవ్వాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలన్నారు. ఓటరు జాబితాకు సంబంధించిన ఫిర్యాదులను ఎన్నికల నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ సుధాకర్, విఆర్‌ఒలు , సచివాలయ సిబ్బంది, బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

# వైసీపీ సీనియర్ నేత అత్తోటి మృతి



**వలేటివారిపాలెం ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** నలదలపూరు గ్రామస్తుడు వైసీపీ సీనియర్ నేత కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డికి ముఖ్యఅనుచరుడు అత్తోటి మాలకొండయ్య (65) గురువారం గుండెపోటుతో మృతి చెందారు.ఉదయం 7.30గంటల ప్రాంతంలో ఆయనకు గుండె నొప్పిరావడంతో వైద్య చికిత్స నిమిత్తం కందుకూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.వెంటనే ఆయన మృతి చెందినట్లు తెలిపారు.ఆయనకు గల ఒక్క కుమారుడు లండన్‌లోనూ,ఇద్దరు కుమార్తెల్లో ఒకరు హైదరాబాదులోనూ మరొకరు నెల్లూరులోనూ ఉనా ్నరు.ఈయన మృతి చెందిన సమాచారం తెలియగానే బందు మిత్రులు దిగ్రా ్బంతికి గురయ్యారు. ఈయన మృతిపట్ల స్థానిక శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి, నలదలపూరు మాజీ సర్పంచ్ ఉన్నం వెంకటేశ్వర్లు, వలేటివారిపాలెం వైసీపీ మండల అధ్యక్షుడు పరిటాల వీరాస్వామి,వైసీపీ సీనియర్ నేతలు అనుమోలు వెంకటేశ్వర్లు,ఇంటూరి హరిబాబు తదితరులు తీవ్ర సంతాపం వ్యక్తంచేశారు.నలదలపూరులో వైసీపీకి పెద్దదిక్కులేకుండా పోవడం దురదృష్టకరమని అనుమోలు వెంకటేశ్వర్లు అన్నారు.

# వేళలు పాటించని ఉపాధి సిబ్బంది



దుత్తలూరు,ఫిబ్రవరి15,ప్రభాతవార్త స్థానిక ఉపాధి కార్యాలయ సిబ్బంది తమ ఇష్టానుసారంగా వ్యవహరస్తూ కనీసం వేళలు పాటించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.గురువారం స్థానిక జాతీయ ఉపాధి హామీ కార్యాలయం ఉదయం 11గంటలకు కూడా తలుపులు తెరుచుకోకపోవడంతో తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తూ కార్యాలయంలో పనిచేసే సిబ్బందిని తిట్టుకుంటూ వెనుతిరిగారు.ఆ కార్యాలయం ఎంపీడీఓ కార్యాలయ అవరణలో ఉన్నప్పటికీ తమకు ఎవరు పట్టించుకోరు అనే ఉద్దేశంతో ఇప్పుమొచ్చినప్పుడు రావడం,వెళ్లడం జరుగుతుందని ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.దుత్తలూరులోని ఉపాధి కూలీలకు పనికల్పించడం లేదని,పని రోజులు ఉన్నా కూలీలు అడిగినా సిబ్బంది మాత్రం పట్టించుకోవడం లేదని, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కాబట్టి జిల్లా అధికారులు,ఉపాధిహామీ కార్యాలయ పనితీరుపై దృష్టిపెట్టి కూలీలకున్యాయంచేయాలని కోరు తున్నారు.

## నేడు వ్యవసాయశాఖ మంత్రి కాకాణి మనుబోలు రాక

**మనుబోలు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త :** మనుబోలుకు శుక్రవారం ఉదయం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి విచ్చేస్తున్నారని మండల వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగో పాల్‌రెడ్డి తెలిపారు. జాతీయ రహదారి పక్కన దువ్వూరు సుబ్బారెడ్డి కళ్యాణ మండపం వద్ద వైఎస్సా ర్‌సీపీ కార్యాలయాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. ఎన్నికలు సమీ పిస్తుండటంతో సర్వేపల్లి నియోజకవర్గంలోని మనుబోలులో ముందుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించడం విశేషం. ఈ కార్యక్రమానికినాయకులు, కార్యకర్తలు, కాకాణి అభిమానులు తరలిరావాలని హరగోపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## రైల్వే సిబ్బంది అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

**బిట్రగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో బుధవారం అర్ధరాత్రి నెల్లూరు వైపు వెళ్తూ ఆగివున్న బొగ్గు వ్యాగిన్‌లో ఒక్కసారిగా పొగలు, మంటలు చెలరేగాయి. దీంతో విధి నిర్వహణలో వున్న కీమెన్ గమనించి రైల్వే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకుని అప్రమత్తమైన రైల్వే సిబ్బంది కావలి అగ్నిమాపకదళానికి ఫోన్ చేసి ఫైరింజన్ తెప్పించడంతో మంటలను పూర్తిగా ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పినట్లయింది.

## రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహం

**బిట్రగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని కి.మీ.226-24-26 పోస్టుల మధ్య దిగువ లైన్‌లో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని కనుగొన్నట్లు జిఆర్‌పి పోలీసులు తెలిపారు. మృతుడి వయసు 55-60 సంవత్సరాల మధ్య వుంటుందని,బ్లూ రంగు టీషర్ట్ పైన లైట్ రోజ్ కలర్ గీతలు కలిగి వున్నాయని ఆకుపచ్చ లుంగీ ధరించి వున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించి కేసును బిట్రగుంట జిఆర్‌పి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపిడివోచే సచివాలయం తనిఖీ



**బిట్రగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** బోగోలు మేజర్ పంచాయతీలోని బిట్-3 సచివాలయాన్ని ఎంపిడివో ఎస్.కె.జమీవుల్లా గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నవరత్నాలు పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా లబ్ధిదారులకు జరుగుతున్న రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించారు. ప్రభుత్వం నుంచి జగనన్న కాలనీలకు ఇంటి నివేశన స్థలాలు పొందిన లబ్ధిదారులకు పైసా ఖర్చు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయిస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సమావేశమై ఆయుష్మాన్ భారత్, ఎంపిఐ రిజిస్ట్రేషన్ గురించి తగు సూచనలు ఇచ్చారు.

## నూతన వధూవరులకు ఫ్రిజ్‌లు బహుకరించిన శానం కృష్ణ దంపతులు




కావలి రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త కావలి మున్సిపాల్టీ పరిధిలోని 18వ వార్డు జంగాల కాలనీలో గురువారం వివాహం చేసుకున్న నూతన వధూవరులు శివలింగం భూదేవి, శ్రీనివాస్ దంపతులు, లక్ష్మి, సాయితేజ దంపతులకు ఆ వార్డుకు చెందిన టీచర్ శానం కృష్ణ, దివ్యప్రణీతలు ఫ్రిజ్‌లు అందజేశారు. వారి వివాహానికి శానం కృష్ణ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా శానం కృష్ణ మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా 18వ వార్డులో వివాహాలు చేసుకున్న నూతన వధూవరులకు బీరువాలు, డబుల్ కాట్ బెడ్లు, ఫ్రిజ్‌లు, బంగారు కమ్మలు, తాళిబొట్లు, పెళ్లికి సంబంధించిన వస్తువులు తమవంతుగా ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగా ఈ రోజు ఈ రెండు పెళ్ళిళ్ల జంటలకు ఫ్రిజ్‌లు బహుకరించామన్నారు. ఈ వార్డులోని ప్రజలందరూ మా కుటుంబ సభ్యులతో సమానమన్నారు. వారికి ఏ కష్టం వచ్చినా తమవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఎల్లవేళలా అండగా వుంటామన్నారు. వార్డు ప్రజలు మాపై చూపుతున్న ప్రేమాభిమానాలు కూడా మరువలేనిదన్నారు. నూతన వధూవరుల తల్లిదండ్రులు శానం కృష్ణ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆదిలక్ష్మి, కరిష్మా, గౌస్‌బాషా, అలీ, షాహుల్, జలీల్, షాకిర్, మహేష్ తదితర మిత్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలు వైసిపిలో చేరిక



**కావలి రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుండి 50 కుటుంబాలు ఆముదాలదిన్నె సర్పంచ్ ఉడా బ్రహ్మానందం, మాజీ ఎయంసి డైరెక్టర్ కాటా శ్రీనివాసులురెడ్డి, మాజీ జెడ్పీటీసీ కందుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి వల్ల రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందన్నారు. వైసిపిలో వీరందరికి సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని, కావలి నియోజకవర్గంలో వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గోవిందరెడ్డి, మన్నెం శ్రీనివాసులు, మోర్ల బాలచంద్ర,మాతిన శ్రీనివాసులు, తాతా కృష్ణయ్య, ఉప్పాల మధు, బాలాజీ, శ్రీహరి, పొట్టెయ్య,శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబరం

**వెంకటాచలం పిబ్రవరి 15 ప్రభాతవార్త** జివిఆర్ జూనియర్ కళశాల,ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చివరి రోజున మండల పరిదిలోని బురాన్‌పుర్ గ్రామంలోని ప్రాదమిక పాఠశాలలో జయ భారత్ హస్పటిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబరం నిర్వహించారు.ఈకార్యక్రమాని విఎస్‌యూ రిజీస్ట్రార్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.సేవా కార్యక్రములో చురుగా పాల్గోన్నా ఎంతో మందికి సేవా రంగాంలో ఎన్ఎస్ఎస్ వాలీంటర్లు కీలక పాత్ర పోసిస్తున్నారు.45 మందికి పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.పాఠశాల మొక్కలు నాటారు.ఈకార్యక్రములో కళశాల ప్రిన్సిపాల్ ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ ఆపిసర్ దోర్నాదుల వెంకటేశ్వర్లు జాకీర్,చెంచురామయ్యనకసింహరావు,తదితరులు పాల్గోన్నారు.

## 20న టీడీపీ బీసీ సదస్సు



మనుబోలు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త ఈనెల 20వ తేదీ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బీసీ సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలుగుదేశం పార్టీ ఎన్నికలకు ముందు బీసీలకు ప్రాధాన్యత ఇస్తూ సదస్సు నిర్వహించేందుకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఏలూరి కోదండరామిరెడ్డి, పి.రామ్‌మోహన్‌రెడ్డి, ఎస్‌కే అమీర్‌భాషా, ఆంజనేయులు ఆధ్వర్యంలో మనుబోలులో బీసీ సదస్సుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. హైవే వినాయకుని విగ్రహం నుండి కోదండరామపురం రామచంద్రారెడ్డి కళ్యాణ మండపం వరకు పెద్ద ర్యాలీ నిర్వహించి అక్కడ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నారు. సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ భారీ బీసీ బహిరంగ సభకు నియోజకవర్గ బీసీలు పాల్గొనాలని తెలుగుదేశం పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్‌లోకి ఒకే ఒక్కడు



మనుబోలు, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త మండలంలోని అక్కంపేట గ్రామానికి చెందిన పోలయ్య అనే యువకుడు బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నాడు. అక్కంపేట గ్రామ వైకాపాలో కిరణ్‌కుమార్‌రెడ్డి దగ్గర ఉన్న పోలయ్య ఉన్నపలంగా కాంగ్రెస్‌లోకి పోవడం చర్చనీయాంశమైంది. సర్వేపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పూల చంద్రశేఖర్ కండువా కప్పి పోలయ్యను పార్టీలోకి చేర్చుకున్నాడు. ఈ మధ్య కాలంలో అనేక మంది వైకాపాలోకి, తెలుగుదేశం పార్టీలోకి చేరుతుంటే పోలయ్యకాంగ్రెస్‌లోకి పోవడం చర్చనీయాంశమైంది. నియోజకవర్గంలో పూల చంద్రశేఖర్ గట్టి మెజార్టీతో గెలుపించుకుంటామని కాంగ్రెస్ ఎస్సీ నేత బి.విజయ్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు.

## మండుతున్న ఎండలు

**కలిగిరి, పిబ్రవరి15, ప్రభాతవార్త;**ఎప్పుడూలేనంతగా ఎండలు మండిపోతున్నాయి.ప్రతిసంవత్సరం ఏప్రేల్ మాసం దాటిన తరువాతనో లేదా ఏప్రేల్ మాసంలోనోఏండలు అధికమవ్వడం జరుగుతుంది. ఈసంవత్సరం పిబ్రవరిమాసంలోనే ఎండలు అధికమై 36డిగ్రీలు దాటుతుండడంతో ప్రజలు ఎండలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈసమయంలోనే ఎండలు ఇలా ఉంటే ఇక మే, జేన్ మాసాలలో ఎండలు ఎలా ఉంటాయా!అని ప్రజలు ఆలోసిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ ఈసంవత్సరం సక్రమంగా వానలు పడక ఎక్కడీ నీరులేదు. దానికి తోడు ఇప్పుడే ఎండలు అదికమవ్వడంతో పైర్లకు నీరులేదు సరికదా పసువులకు సైతం నీటికి ఇప్పుడు కటకటలాడుతున్నాయి.

## నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి



**కోవూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేపట్టే భవనాల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి అని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సుబ్బరాజు అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు , మోడేగుంట, తదితర ప్రాంతాల్లో నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయాలు, వైఎస్సార్ పీపుల్స్ క్లినిక్ నిర్మాణ పనులను గురువారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో ప్రస్తుతం పూర్తయిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రైతుభరోసా కేంద్రాలు, గ్రామ సచివాలయాలను ఎంతో నాణ్యతగా నిర్దేధశించిన ప్రమాణాలతో రూపుదిద్దుకునేలా చొరవ తీసుకున్న పంచాయతీరాజ్ ఇంజనీర్లను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇదేస్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ గౌతమ్, ఏఈ పరమేశ్వరలింగం, గ్రామ సర్పంచ్‌లు జెట్టి రాజగోపాల్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## గ్రూప్-2 పరీక్షల ఏర్పాట్లపై చర్చ



**కోవూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కోవూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం నిర్వ హించనున్న గ్రూప్-2 పరీక్షలకు సంబంధించి ఏర్పాట్లపై పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్‌తో పరీక్షల లైసన్ ఆఫీసర్ , మండల విద్యాశాఖ అధికారి రహీమ్ గురువారం పరీక్షల ఏర్పాట్లను సంబంధించిన చర్చించారు. మొత్తం ఈ పరీక్షలకు సంబంధించి ఎంతమంది పరీక్షలు రాస్తున్నారు.. ఎన్ని రూములు ఏర్పాటు చేసున్నారు.. ఎంతమంది ఇన్విజిలేటర్లు అనే విషయాలపై ఈ సందర్భంగా వారు చర్చించారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తెలిపారు.

## ఈ క్రాప్ నమోదు రైతులకు ఉపయోగకరం

**కోవూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** వ్యవసాయ సాగు చేసే రైతులు ఈ క్రాప్, ఈకేవైసీ నమోదు చేసుకోవడం వలన రైతులకు ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని మండల వ్యవసాయ సహాయ సంచాలకులు సుజాత అన్నారు. కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం ఆమె రైతులతో పలు విషయాలను చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసే రైతులు అనుకోని పరిస్థితుల వలన పంట దెబ్బతింటే ఈ క్రాప్ నమోదు చేసుకుంటేనే వారికి ప్రభుత్వం ద్వారా నష్టపరిహారం వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు వ్యవసాయ సహాయకులకు సహకరించాలన్నారు. ఈ పరిశీలనలో ఆమె వెంట వ్యవసాయ సహాయకులు, తదితరులు ఉన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో ఉద్యోగస్తుల నిరసన



**కోవూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయ ప్రాంగంలో గురువారం భోజనం సమయంలో ఏపీజేఏసీ ఉద్యమ కార్యాచరణలో భాగంగా ఉద్యోగస్తులు నల్లబ్యాడ్జీలు ధరించి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటై 48 నెలలు కావస్తున్నా ఇంతరవకు ఉద్యోగస్తులకు రావాల్సిన అనేక బకాయిలు పెండింగ్‌లోనే ఉన్నాయన్నారు. ముఖ్యంగా పెండింగ్ డీఏలను కూడా వెంటనే విడుదల చేయాలన్నారు. దీంతో పాటు పీఆర్సీ బకాయిలు కూడా ఉన్నాయని, వాటిని కూడా వెంటనే విడుదల చేసేలా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు తాలూకా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు దిలీప్, ఎన్జీవో నేతలు దయాకర్, కిరణ్, రమణయ్య, సుబ్రహ్మణ్యం, జాన్సన్ తదితరులు ఉన్నారు.

## నూతన సాంకేతిక పద్ధతులపై అవగాహన చేసుకోవాలి




**కోవూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** కంప్యూటర్ రంగంలో వస్తున్న నూతన సాంకేతిక పద్ధతులపై ఇంజనీరింగ్ విద్యార్థులు పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో చివరి సంవత్సరం సీఎస్ఈ విద్యార్థులకు క్లౌడ్ కంప్యూటింగ్ వర్క్‌షాప్ గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ విభాగంలో సెక్యూరిటీ డేటా విభాగాల్లో సీఎస్ఈ విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకే ఇటువంటి సదస్సులను తమ కళాశాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ సదస్సులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ రిసోర్స్ పర్సన్‌గా జావెన్ టెక్నాలజీ డేటా అనలైజిస్ట్ వెంకట సాయి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఈ విభాగాధిపతి గాయత్రి, డాక్టర్ రజనీ, అధ్యాపకులు ఉన్నారు.

## కోడిపందెం స్థావరంపై పోలీసులు దాడులు

**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చెన్నాయపాళెం పెదపట్టపుపాళెం ప్రాంతంలోని కోడిపందెం స్థావరంపై కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు గౌడ్ గురువారం పోలీస్ సిబ్బందితో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఐదు మందిని అదుపులోకి తీసుకున్నారు.8 కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. 2 వేల 700 రూపాయల నగదును పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**డాక్యుమెంటు పోయినది**

నేను లోగా 16.11.2012 తేదిన కొనుగోలు చేసిన కావలి సబ్ రిజిస్ట్రారు కార్యాలయంలో రిజిష్టరు కాబడిన డాక్యుమెంట్ నెం: 3902 /2012కు సంబందించిన 25 అంకణముల ఇంటి స్థలము ఒరిజినల్ డాక్యుమెంటు తేది 08.02.2024న అడవిరాజుపాళెం నుండి కావలికి బైక్ పై వెళుతుండగా మార్గ మధ్యలో పోయినది. దొరికిన వారు తెలియజేయగలరు.

కప్పల రవీంద్ర రావు
సెల్: 96421 65046, 70951 52011

## మాలేపాటి సోదరుల సహకారంతో తనకు టిడిపి ఇన్‌చార్జ్ పదవి !



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా తనను నియమించేందుకు మాలేపాటి సోదరుల సహకారం మరువలేనిదని కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. గురువారం నెల్లూరులోని మాలేపాటి నివాసంలో మాలేపాటి సోదరులను కావ్య ఘనంగా సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. మాలేపాటి నివాసంలో కావలికి సంబంధించిన సమన్వయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాలేపాటి సోదరులు మాట్లాడారు. ఎన్ని విష ప్రచారాలు చేసినా ధీటుగా ఎదుర్కొని సమిష్టిగా తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కావలిలో తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామన్నారు. ముఖ్యమంత్రిగా మళ్లీ చంద్రబాబునాయుడుని గద్దెనెక్కిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, టిడిపి కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి నేత పోతుగంటి శ్రీకాంత్, టిడిపి కావలి మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం

**వెంకటాచలం పిబ్రవరి 15 ప్రభాతవార్త** దివ్యాంగుల కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంయక్త ప్రాంతీయ కేంద్రం సిఆర్,సి, నెల్లూరు దివ్యాంగుల సాదికారిత విభాగం భారత ప్రభుత్వం దివ్యాంగుల కోసం నైపుణ్యాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేయడం జరిగిందని సిఆర్,సి డైరక్టర్ మనుజోకుమార్ ఎస్పీ తెలియజేశారు.ఈ శిక్షణ కేంద్రములో టైలరింగ్,(శారీరక వైకల్యం) మరియు,డేటా ఎంట్రీ,ఆపరేటర్,(అందత్వము) జిల్లాలోని దివ్యాంగులందరు ఈ అవకాశాని సద్వినియోగం చేసుకోవాలిని సూచించారు.శిక్షణ పూర్తి చేసుకున్న దివ్యాంగులకు ఉద్యోగ నియామకాల్లో పూర్తి తోడ్పాటు ఇవ్వడం జరుగుతుందన్నారు.అస్టిస్టెంట్ డైరక్టర్ అక్బర్ అలీ మాట్లడుతూ సిఆర్,సి సెంటర్ నందు దివ్యాంగుల కోసం శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయటం జరిగిందిని శిక్షణ పూర్తి చేసుకోని తమ స్వయం ఉపాదికి ఎంతోగానో ఉపయోగ పడుతుందన్నారు.దివ్యాంగులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విధుల్లో ఉండి మృతి చెందిన అంగన్‌వాడీలకు జీవిత భీమా కల్పించండి



**నెల్లూరు టౌన్, ఫిబ్రవరి 15, ప్రభాతవార్త** విధుల్లో ఉంటూ మృతి చెందిన అంగన్‌వాడీలకు జీవిత భీమా సౌకర్యం కల్పించడంతో పాటు ఆ కుటుంబంలోని అర్హులైన ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్ యూనియన్ అధ్యక్షురాలు వై.సుజాతమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి ఆమె జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఐసీడీఎస్ పీడీ కార్యాలయంలో జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ డిసెంబర్ నుంచి ఇప్పటి వరకు మృతి చెందిన అంగన్‌వాడీ వర్కర్స్ మరియు హెల్పర్లకు జీవిత భీమా సౌకర్యం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని అలాగే ఆ కుటుంబంలో అర్హులైన ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరారు. అలాగే అంగన్‌వాడీల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరు ప్రాజెక్టు సంగం సెక్టారు, సంగం మండలం, తరుణవాయు గ్రామ గిరిజన కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తూ గత ఏడాది డిసెంబర్ 25వ తేదీన విధుల్లో ఉండి గుండెపోటుతో చనిపోయిన ఇండ్ల ధనమ్మ కుటుంబాన్ని ఆదుకొని ఆ కుటుంబానికి జీవిత భీమా సౌకర్యం అందజేసి ఆ కుటుంబంలోని అర్హులైన ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఉద్యోగుల డిమాండ్లు వెంటనే పరిష్కరించాలి



**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఉద్యోగుల డిమాండ్లను, పిఆర్సీకి సంబంధించిన పలు అంశాల్ని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కావలి జెఏసి చైర్మన్ శివకుమార్ ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులు ఆర్డీవో కార్యాలయ ఆవరణలో నిరసన నినాదాల ప్రదర్శన నిర్వహించారు. ఆర్డీవో శీనానాయక్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో కావలి జెఏసి చైర్మన్ శివకుమార్ మాట్లాడారు. వైసిపి పాలనలో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. డిమాండ్ల సాధనలో మళ్లీ ఉద్యమబాట పట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రావు, పంచాయతీరాజ్ కావలి తాలూకా అధ్యక్షులు దీక్షితులు, రెవెన్యూ శాఖ బ్రహ్మయ్య, పెన్షనర్స్ అధ్యక్షులు రమణయ్య, కార్యదర్శి రాజు,ఉమాశంకర్, షాహుల్ హమీద్, వీరయ్య, ప్రమీల, శ్రీలత, మెర్సీ, సుప్రియ తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## అనారోగ్య శ్రీగా మారిన ఆరోగ్యశ్రీ

**నెల్లూరు ఫిబ్రవరి 15, ప్రభాతవార్త-వైద్యం** పేద ప్రజల కోసం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ఈ వైసీపీ ప్రభుత్వంలో ఎందుకు పనికిరాని అనారోగ్యశ్రీగా మారిపోయిందని నెల్లూరు పార్లమెంటు అధికార ప్రతినిధి డాక్టర్ షేక్ సిరాజ్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నాడు. ప్రజల జీవన విధానంపై ప్రభావితం చేసే వైద్యరంగం జగన్ పాలనతో భ్రష్టుపట్టిపోయిందన్నాడు. రాష్ట్రంలోని పేదల ప్రజలకు వైద్యం దూరం అయిపోయిందన్నాడు. పేదలకు అందించే ఆరోగ్యశ్రీ పథకం ఈ ప్రభుత్వంలో అందడంలేదని సిరాజ్ ఆరోపించాడు. ఆరోగ్యశ్రీ ఉండే ఆసుపత్రులకు రూ.1200కోట్లు ఉండడంతో ఆయా ఆసుపత్రుల యాజమాన్యం నేరుగా ఆరోగ్యశ్రీ వైద్యం అందించమని చెపుతున్నారన్నాడు. సీఎం సొంతజిల్లా కడపతో సహా, రాష్ట్రమంతా ఉన్న ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీపై వైద్యం చేయమని బోర్డులు పెట్టడం దారుణమన్నాడు. దీనికంతటికీ కారణం వైసీపీ చేతకాని పరిపాలననేనని ఆయన విమర్శించాడు. జగన్ ఆర్భాటంగా ప్రారంభించిన ఫ్యామిలీ డాక్టర్ పత్తా లేకుండాపోయిందన్నాడు. తిరిగి ఆరోగ్యశ్రీ సేవలు అందాలంటే చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే ప్రభుత్వ ఆసుపత్రిలో మౌళికవసతులు మెరుగుపరుస్తాడని ఆయన ఆ ప్రకటనలో తెలిపాడు.

## జెవివి నృత్య పోటీలలో 150 మంది విద్యార్థులు

**కావలి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం కావలి రెడ్‌క్రాస్ భవనంలో అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అధ్యక్షతన నృత్య పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో సీనియర్ విభాగం నుండి 21 పాఠశాలలు, జూనియర్ విభాగం నుండి 20 పాఠశాలల నుండి 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నృత్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఎస్.ఉమాశర్మ, ఎల్.లక్ష్మి, యం.చంద్రశేఖర్, శ్రీకర్ల వెంకయ్యలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, కోశాధికారి టి.సుబ్బరామశర్మ, జిల్లా నాయకులు పాపిశెట్టి జానకిరాం, ఉపాధ్యక్షులు చాకలకొండ శారద, సంయుక్త కార్యదర్శులు ఎస్.కె.ఖాదర్‌బాషా, శ్రీకర్ల వెంకయ్య, కార్యవర్గ సభ్యులు యం.వి.యస్.ప్రసాదరావు, కె.జాన్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చకున్న సూరా దంపతులు



**బుచ్చి ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు సమక్షంలో కోవూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి నేతృత్వంలో వవ్వేరు బ్యాంకు మాజీ చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి, జడ్పిటిసి మెంబర్ సూరా ప్రదీప, అమరావతిలో తెలుగుదేశం పార్టీలో తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు పుట్టా రంగనాథం దంపతులు, నాగమాంబాపురంకి చెందిన వల్లూరు రాఘవరెడ్డి, 3 వవార్డు కౌన్సిలర్ అంది ప్రత్యూషా దంపతులు, కోకిల హరి పలువురు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే సంగం మండలం జెండాదిబ్బ జనసేన నాయకులు సూరాయపాళెం పవన్ కూడా చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్ద పుచ్చుకున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎం.వి శేషయ్య, జిల్లా బిసి నాయకులు బత్తల హరికృష్ణా, బండ్ల కొండయ్య,తిరువాయిపాటి నందకుమార్ బుచ్చిరెడ్డిపాళెంకి చెందిన పలువురు టిడిపినాయకులు ఉన్నారు.

## బిట్రగుంటలో రైల్వే పరంగా పరిశ్రమలను నెలకొల్పండి



**బిట్రగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంటలో నిరుపయోగంగా వున్న వందలాది ఎకరాలను రైల్వే పరంగా సద్వినియోగం చేసుకుని అనుబంధ పరిశ్రమలను నెలకోల్పాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి బిజెపి రాష్ట్ర, జిల్లా నేతలతో కలిసి బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నేతలు గురువారం వినతి పత్రం సమర్పించారు. జిల్లా పర్యటనకు వచ్చిన ఆమెను నెల్లూరులో కలిసి ఈ మేరకు వినతి పత్రాన్ని అందజేశారు. బిట్రగుంటలో కరోనా ముందు పలు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు నిలుస్తుండేవని కరోనా తర్వాత రైళ్లను పునరుద్ధరించినా కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు బిట్రగుంటలో నిలుపుదలకు వర్తింపజేయలేదన్నారు. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రయాణికులు సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే కావలి కానీ నెల్లూరు వెళ్లి రైళ్లు ఎక్కాల్సి వస్తుందన్నారు. ఈ విషయాన్ని జిల్లాకు చెందిన ఎంపిల దృష్టికి తీసుకెళ్లినా వారి వినతిని కూడా రైల్వే ఉన్నతాధికారులకు ఖాతరు చేయలేదన్నారు. దీనిపై పరిశీలించాల్సిందిగా కోరగా ఈ విషయాన్ని కేంద్ర పెద్దల దృష్టికి తీసుకెళ్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కందుకూరు వెంకట సత్యనారాయణ, భరత్‌కుమార్ యాదవ్, బిజెపి జిల్లా అధ్యక్షులు వంశీధర్‌రెడ్డి, కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ సి.వి.సి.సత్యం, మండల పార్టీ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస యాదవ్, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ నేతలు చల్లా నరహరి, నాగరాజు, ఎస్.కె.బాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలను అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయండి



**బిట్రగుంట, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వ ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 19 నుండి 25వ తేది వరకు జరగనున్న దృష్ట్యా అధికారులు సమన్వ యంతో పనిచేసి విజయవంతం చేయాలని కావలి ఆర్డీవో శీనానాయక్ ఆదేశించారు. కొండబిట్రగుంట దేవ స్థాన ప్రాంగణంలో గురువారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సూచన మేరకు బ్రహ్మో త్సవాల ఏర్పాట్లపై అధికారులతో ముందస్తు సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో గత అనుభవాల దృష్ట్యా ఎలాంటి అవాంతరాలు, అపశృతులు జరగకుండా దేవాదాయ శాఖ అధికారులతో అన్ని శాఖల డివిజన్, మండల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలన్నారు. ఉత్సవాల సమయంలో లక్షలాది మంది భక్తులు తిలకించేందుకు వస్తుంటారని వారికి తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ద కనపర్చాలని, భద్రతా ఏర్పాట్లు కల్పించాలని, రవాణా సౌకర్యం కల్పించాలని ఆయన వివిధ శాఖల అధికారులకు దిశినిర్దేశం చేశారు. ఈ సమావేశంలో ఇవో రాధాకృష్ణతో పాటు డివిజన్, మండల అధికారులు, ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి సహాయ సహకారాలు అందజేస్తాం

**కావలి రూరల్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామంలో గురువారం రామాలయం పునర్మాణానికి రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు,కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు పాల్గొని ప్రాణప్రతిష్ట చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరిని దుశ్శాలువాలతో, గజమాలలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డిలు మాట్లాడారు. రామాలయ నిర్మాణానికి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 10 లక్షల రూపాయల నిధులను తీసుకువస్తామన్నారు. రామాలయ నిర్మాణానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. గ్రామంలో ఏ సమస్య వున్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించేందుకు ఇద్దరం కలిసికట్టుగా కృషి చేస్తామన్నారు. రెండు రోజులలో చలంచర్ల రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నాయుడు రాంప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ నగళ్ళ శ్రీనివాస కిరణ్, సిరిపురం మాజీ సర్పంచ్ కమతం బలరాం తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన




**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త** ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఐక్య కార్యచరణస మితి(ఏపిజెఎసి) నెల్లూరు నగరశాఖ జేఏసి చైర్మన్ కన్వీనర్ చిలకా రామకృష్ణరెడ్డి,డేగల మార్కం డేయులు ఆధ్వర్యంలోనగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అన్ని పాఠశాలల్లో ఉద్యోగ కార్యాలయాలు అన్ని పాఠశాలలోని ఉద్యోగ ఉపాధ్యాయులు ఈ రోజు ఉదయయం నల్ల బ్యాడ్జీలు ధరించి వారి విధులకు హాజరై మధ్యాహ్న భోజన విరామ సమయంలో సమస్యలు మీద మాట్లాడారు.నెల్లూరు నగరంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలో లంచ్ హవర్ డెమానిస్ట్రేషన్ నిర్వహించడమైంది. జిల్లా జేఏసి కన్వీనర్ నాయుడు వెంకటస్వామి,ఏపీఎన్‌జీజీఎస్ అసోసియేట్,అధ్యక్షులు ఆంజనేయవర్మ,జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణకుమార్,సంయుక్త కార్యదర్శులు లక్కాకుల పెంచలయ్య,పెద్దసంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసిందినేనే..వచ్చేఎన్నికల్లో గెలిసేదీనేనే..బొల్లినేని



**కలిగిరి,పిబ్రవరి15, ప్రభాతవార్త;** గతంలో ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ధి జరిగిందంటే తెలుగు దేశంపాలనలో నేను యంఎల్ఏగా ఉండగా చేసిందేనని, వచ్చే ఎన్నికల్లో కూడా ఉదయగిరిలో టిడిపి తరపున అఖండమైన మెజార్టీతోటి గెలిసి అబివృద్ధి చేసేదికూడా నేనేనంటూ టిడిపి ఉదయగిరి ఇన్చార్జ్ బొల్లి నేని వెంకట రామారావు తెలిపారు.బాబు ష్యూరిటీ భవిష్యత్‌కి గ్యారంటీ కార్యక్రమంలో బాగంగా నియో జకవర్గంలోని మండల కేంద్రమైన కలిగిరిలో బుదవారం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో బొల్లినేని పాల్గొన్నారు. ఈసందర్భంగా మొదట కలిగిరమ్మ గుడిలో పూజలు నిర్వహించి కలిగిరిలోని పాతూరులో జనసేనపార్టీతో కలసి కార్యక్రమాన్ని ప్రారంబించారు.ఈసందర్భంగా మహిలలు బొల్లినేనికి అఖండ స్వాగతం పలికారు. అనంతరం బొల్లినేని వెంకట రామారావు మాట్లాడుతూ తాను గతఎన్నికల అనంతరం ఎంఎల్ఏగా ఈనియోజకవర్గాన్ని ఎంతో అబివృద్ధి చేయడం జరిగిందన్నారు.తెలుగుదేశంపాలనలో తాను చేసిన అబివృద్ధి తప్ప మరలా ఎక్కడా అబివృద్ధి జరగలేదన్నారు.వానలు లేక రైతులు పంటలు పండించక ఇబ్బందులు పడుతున్నారన్నారు.సోమశిలలో నీరు ఉన్నా ఉత్తరకాల్వకు నీరు ఇవ్వలేదన్నారు. రోడ్లు గుంతలమైయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.వైసిపి ప్రభుత్వం బటన్ నొక్కడంతప్ప చేసిన అబివృద్ధి ఏదీ లేదన్నారు.రాబోయే ఎన్నికల్లో తాను గెలిస్తే ఈప్రాంత అబివృద్ధి కి పాటు పడతానన్నారు. కలిగిరికి స్కిల్ డెవలప్ మెంట్ సెంటరుతోపాటు. రోడ్ల అబివృదికృషిచేస్తామన్నారు.మెట్టప్రాతమైన ఉదయగిరికి సోమశిల నీరుపారించి రైతులను ఆదుకుంటానన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చే ప్రజలఅబివృద్దికి పాటు పడుతుందని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అబ్యర్థిని గెలిపించాలని, చంద్రబాబునాయుడిని ముక్యమంత్రిగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమాజీ జడ్పీచైర్మన్ పి. చెంచల బాబు యాదవ్, మాజీ రైతు సంఘుఅద్యక్షులు బివి. రామారా వు,మెట్టుకూరి రామిరెడ్డి,మెట్టుకూరి రంజీవిరెడ్డి,గంజం రాఘవేంద్ర, బిజ్జం వెంకట క్రిష్ణారెడ్డి, కొండపల్లి వెం కట్రావు,జనసేన మండల అద్యక్షులు,బండారులక్ష్మీన్నారాయణ, నీలిఓబయ్య,బండారు మల్లికార్జున ,నిశ్శంకరసురేష్,తెల్లపాడుసుబ్బారావుతదితరులు పాల్గొన్నారు.

## విద్య, వైద్య రంగాలకు ముఖ్యమంత్రి పెద్దపీట



**కోవూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** : రాష్ట్రంలో విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి పెద్ద పీట వేయడమే కాకుండా వాటి అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అని గ్రంథాలయ సంస్థ చైర్మన్ డి. శారద అన్నారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి నూతన శాఖా గ్రంథాలయాన్ని గురువారం కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో విదేశీ విద్యను అభ్యసించాలంటే విద్యార్థులు అనేక ఇబ్బందులు పడే వారన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత 250 మంది విద్యార్థులకు విదేశీ విద్య కల్పించడమే కాకుండా వారి ఫ్లైట్‌కు అయ్యే ఖర్చులు కూడా ప్రభుత్వమే భరించిందన్నారు. ఇంక కొద్ది రోజుల్లో వారు చదువు పూర్తి చేసుకుని ఉద్యోగాల్లో స్థిరపడతారని, వారి ద్వారా ఆంధ్రప్రదేశ్ ఖ్యాతి విదేశాల్లో ఎగబాకిందన్నారు. కోవూరులోని ఈ గ్రంథాలయ నిర్మాణానికి తమవంతుగా ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి కుటుంభ సభ్యులు రూ. 5 లక్షలు విరాళంగా ఇవ్వడమే కాకుండా ఈ భవనాన్ని మినీ ఫంక్షన్ హాల్‌లా తీర్చిదిద్దడం పట్ల తమకెంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లా లో కెల్లా ఉత్తమ భవనంగా దీనిని నిర్మించిన రాధాకృష్ణారెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. జిలా ్లలో ఉన్న 60 గ్రంథాలయ భవనాల్లో 30 భవనాలు మరమ్మతులు దిశలో ఉన్నాయన్నారు. తాను చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జిల్లాలో 5 కొత్త భవనాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా కోటి రూపాయల వ్యయంతో పుస్తకాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రూప్-1, గ్రూప్-2 , ఐఏఎస్, ఐపీఎస్ శిక్షణ తీసుకునే యువకులకు తమ గ్రంథాలయాల్లో పుస్తకాలు , ల్యాప్‌టాప్‌లు, ఈ పుస్త కాలు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మరలా ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యేగా ప్రసన్నకుమార్‌రెడ్డిని తప్పక గెలిపించుకోవాలని ఈ సందర్బంగా ఆమె పిలుపునిచ్చారు. అంతకుముందు ప్రజాప్రతినిధులను, అధికారులను మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య పూలవర్షంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి,పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి,ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మన్‌మోహన్‌రెడ్డి ఎంపీపీ టి. పార్వతి, వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, డీఎల్‌డీపీ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కుమార్‌రాజా, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత కుమార్‌రెడ్డి, యువజన నాయకుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, నేతలు విజయసేనారెడ్డి జుబేర్ బాషా, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, జ్యోతి, ఉపసర్పంచ్ మోషా, కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్‌గౌడ్, పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, దేవస్థాన ధర్మకర్తలు పచ్చిపాల విజయలక్ష్మి, వైసీపీ యువనాయకులు సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌స్వామి, గ్రంథాలయ బాండాగారి సురేంద్రరెడ్డి, మాజీ బాంబాగారి యానాదిరెడ్డి, శంకరయ్య, తదితరులు ఉన్నారు.

## ఎస్సై ఇంద్రసేనారెడ్డిని సన్మానించిన కల్లూరి



**ఉదయగిరి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలో ఎస్సై ఇంద్రసేనారెడ్డిని పలువురు వైసీపీ నాయకులతో కలిసి సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు కల్లూరు వెంకటేశ్వర్లు రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పలు కేసుల విషయంలో పగ్బందీగా సాక్షాలు తారుమారు కాకుండా విధులపట్ల అంకిత భావంతో పనిచేసినందుకు గాను ముద్దాయిలకు శిక్షపడే విధంగా ప్రయ త్నించినందుకు గాను జిల్లా ఎస్పీ డాక్టర్ తిరుమలేశ్వర్‌రెడ్డిచేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నందుకు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డిని సన్మానించామని ఆయన తెలిపారు.అలాగే విధి నిర్వహణలో అంకితభా వం తో పనిచేసిన కోర్టు కానిస్టేబుల్ సుబ్బయ్యను కూడా ప్రశంసపత్రం అందడం అభినందనీయమన్నారు.అలాగే మనుముందు రోజుల్లో ఎస్సై ఇంద్రసేనారెడ్డి మరెన్నో పథకాలను అందుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని మనస్పూర్తిగా ఆకాంక్షిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ నాయకులు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కళాజాత బృందాలను ప్రారంభించిన డీఎంహెచ్‌ఓ



**నెల్లూరు ఫిబ్రవరి 15, ప్రభాతవార్త-వైద్యం** ఎయిడ్స్, సుఖవ్యాధుల నివారణపై అవగాహన కల్పించే కళాజాత బృందాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ మల్లి పెంచలయ్య జెండా ఊపి ప్రారంభించాడు. గురువారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో పెంచలయ్య శ్యామల, శ్రీనివాస కళాజాత బృందాలు ఈనెల 16 నుంచి 22వ తారీఖు వరకు జిల్లాలోని నిర్దేశిత ప్రాంతాల్లో ఎయిడ్స్, సుఖవ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పిస్తారని ఆయన తెలిపాడు. ఈ కార్యక్రమంలో డిఎల్‌టీఓ ఖాదర్‌వల్లి, బి శ్రీనివాసరావు, కె శివ, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, వివిధ కళాకారులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల పట్ల నిర్లక్ష్య భావం మంచిది కాదు



**కోవూరు, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త :** ప్రస్తుతం సమాజంలో తమను పెంచి ఇంతటి వాడిని చేసిన తల్లి దండ్రుల పట్ల కొడుకులు నిర్లక్ష్య భావం చూపడం మంచిది కాదని వారిని గౌరవించడం, పూజించడం నేర్చు కోవాలని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి నూతన శాఖా గ్రంథాలయ భవన ప్రారంభం కార్యక్రమంలో భాగంగా శిలాఫలకాన్ని గురువారం ఆయన ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతికున్న తల్లిదండ్రులను సక్రమంగా చూడని పరిస్థితుల్లో దివంగతులైన తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా చొరవ తసీఉకోవడం ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. కోవూరులోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలకు తమ తల్లి పచ్చిపాల రామనాథమ్మ పేరు మీద 10 లక్షలు ఈ కుటుంబ సభ్యులు అందజేశారని, అదేవిధంగా పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయానికి రూ. 5 లక్షలు ఈ కుటుంబ సభ్యులే వితరణగా అందజేశారన్నారు. పచ్చిపాల రాధాకృష్ణారెడ్డిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తమ పాలనలో విద్య, వైద్య రంగానికి పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. నాడు-నేడు పథకంతో ఈ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మార్చివేసేలా ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. అ గ్రంథాలయంలో 38 రకాల వివిధ భాషల పేపర్లు, 18631 పుస్తకాలు, 1077 మంది సభ్యులతో ఈ గ్రంథాలయం కొనసాగుతుందన్నారు. ఇంత ఆకర్షణీయంగా ఈ గ్రంథాలయ భవన నిర్మాణం చేపట్టిన పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను వారి సోదరుడు మల్లికార్జునరెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు.

**- తల్లిదండ్రుల కోసమే చదువు మానేశా** తమ కుటుంబంలో అందరూ చదువుకున్న వారే అని తాను మాత్రం తమ తల్లిదండ్రుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని మధ్యలో చదువు ఆపేశానని కోవూరు ఏఎంసీ చైర్మన్ రధాకృష్ణారెడ్డి పేర్కొన్నారు. నూతన గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మా ట్లాడుతూ కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ పాఠశాలలో తాను చదువుతున్న సమయంలో తల్లిదండ్రుల కోసం చదువు మానేసి వారి సేవలోనే ఆనందంగా ఉందన్నారు. తమ సోదరులు, కుటుంబ సభ్యుల సహకారంతో షిరిడీ సాయిబాబా దేవాలయం, పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయం, కోవూరులోని కైలాసభూమి, పచ్చి పాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దామన్నారు. ఈ గ్రంథా లయ నిర్మాణ పనుల్లో పాల్గొనడం తమకెంతో ఆనందంగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి,పచ్చిపాల మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ పార్వతి, జెడ్పీ టీసీ సభ్యులు శ్రీలత, తదితరులు ప్రసంగించారుకార్యక్రమంలో .పడుగుపాడు సొసైటీ చైర్మన్ మలి ్లకార్జున్‌రెడ్డి, డీఎల్‌డీపీ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి కుమార్‌రాజా, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంతకుమార్‌రెడ్డి, యువ జన నాయకుడు నల్లపరెడ్డి రజిత్‌కుమార్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, నేతలు విజయసేనారెడ్డి జుబేర్ బాషా, గంగవరం సర్పంచ్ లక్ష్మీకుమారి, జ్యోతి, ఉపసర్పంచ్ మోషా, కోవూరు సీఐ టీవీ శ్రీని వాసరావు, ఎస్సై రంగనాథ్‌గౌడ్, దేవస్థాన ధర్మకర్తలు పచ్చిపాల విజయలక్ష్మిప్రముఖ దంత వైద్యులు డాక్టర్ మన్‌మోహన్‌రెడ్డి, వైసీపీ యువనాయకులు సాయియశ్వంత్‌రెడ్డి, జగదీష్, శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌స్వామి, గ్రంథాలయ బాండాగారి సురేంద్రరెడ్డి, మాజీ బాండాగారి యానాదిరెడ్డి, శంకరయ్య, తదితరులు ఉన్నారు.

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాజన్న



**ఉదయగిరి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని దేవలాలగడ్డ ప్రాంతంలో ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన ఇంటింటికి తిరుగుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను గూరి అవి వారికి అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.ప్రజలతో మాట,మంతి నిర్వహించిన ఆయన రాబోయే ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుంటే ప్రజలకు అందుతున్న సంక్షేన పాలన కొనసాగుతాయని చంద్రబాబు నాయుడు చెప్పే అబద్దపు మాటలు నమ్మి ఎవరూ మోసపోవద్దని ఆయన తెలియజేశారు.అనంతరం దేవలాలగడ్డలో విశ్రాంత ఉద్యోగి ఎస్‌కె హుస్సేన్ మృతిచెందడంతో ఆయన పార్థీవ దేవాహాన్ని సందర్శించి వారి కుటుంబసభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.అక్కడ నుండి మండలంలోని అప్పసముద్రం గ్రామానికి వెళ్లి అక్కడ జరిగిన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి,జిల్లా కోఆప్షన్ స భ్యులు గాజుల తాజుద్దీన్,గాజుల షర్ఫుద్దీన్,కల్లూరి వెంకటేశ్వర్లురెడ్డి,అక్కి భాస్కర్‌రెడ్డి,అంజద్‌బాషా,ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 21న జరిగే మేకపాటి గౌతమ్‌రెడ్డి సంస్కరణ సభకు తరలిరండి



ఉదయగిరి,ఫిబ్రవరి15,ప్రభాతవార్త మండలకేంద్రమైన ఉదయగిరిలోని శ్రీ మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో మాజీపార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మా ట్లాడుతూ ఫిబ్రవరి 21వ తేదీ మేకపాటి గౌతమ్‌రెడ్డి ద్వితియ వర్ధంతి సంస్కరణ సభను శ్రీమేకపాటి గౌత మ్‌రెడ్డి వ్యవసాయకళాశాల డీన్ టి.గోపికృష్ణ అనుమతితో కళాశాల ఆవరణంలో ఏర్పాటు కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి సాంస్కృతిక గాయనీ,గాయకులు,పండితులు,భరతనాట్య కళా కారులు విచ్చేస్తారని,కార్యక్రమానికి విచ్చేసే ప్రతిఒక్కరికీ తగిన సదుపాయాలతో పాటు భోజన వసతిని కూడా ఏర్పాటు చేస్తున్నామని,కావున ఆత్మకూరు,ఉదయగిరి నియోజకవర్గ ప్రజలను ఫిబ్రవరి 21వ తేదీ ఉదయం 9గంటలకు జరిగే కార్యక్రమానికి రావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని తెలియజేశారు.కార్యక్రమానికి వచ్చే మహిళలకు అక్కచెల్లెమ్మలను సన్మానించుకుని వారికి తగిన విధంగా మేకపాటి గౌతమ్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా తగిన విధంగా సత్కరించుకుంటామని తెలిపారు.అదేరోజు నుండి మేకపాటి గౌతమ్‌రెడ్డి స్మృతివ నాన్ని దాదాపు 7కోట్ల నిధులు వ్యచ్చించిపనులు ప్రారంభిస్తామని తెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చలువ వలన ఉదయగిరికి వ్యవసాయ కళాశాల వచ్చిందని,అలాగే వెలుగొండ ప్రాజెక్టు,కెనాల్ ద్వారా పెద్దిరెడ్డిపల్లి రిజర్వాయర్‌కు సోమశిల నీళ్ళను అందించి దాదాపు లక్ష ఎకరాల పై చిలుకు భూమిని సాగులోకి తీసుకుని వచ్చే కార్యక్రమం అతితోందరలోనే మొదలవుతుందని తెలిపారు.రెండవసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి ప్రమాణం చేస్తున్నారని,వెంటనే ఉదయగిరి నియోజకవర్గ ప్రాజెక్టు పనులు పూర్తిస్థాయిలో పూర్తిచేస్తారని తెలిపారు.రాబోయే రోజుల్లో మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాలను మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ యూనివర్సిటీగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మార్చుతున్నాడని ఆయన తెలి పారు.ఈ కార్యక్రమంలో మేకపాటి రాజగోపల్‌రెడ్డితో పాటు గాజుల తాజుద్దీన్,గాజుల షర్ఫుద్దీన్, నరసింహారెడ్డి,గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రాల్లో ప్రజలకు మరింత సర్వీసులు

**నెల్లూరు అర్బన్,ఫిబ్రవరి15,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయ మీటింగ్ హాల్లో నిర్వహించిన ఒకరోజు వర్క్‌షాపులకు జిల్లాలోని 153గ్రామవార్డు సచివాలయాలన ఆధార్ కేంద్రాల అపరేటర్లు హాజరైయ్యారు.దీనికి బిఎస్‌డబ్ల్యు ఎస్ఇన్‌చార్జ్ అధికారిగా డిఆర్డిఏపిడి సాంబశివరావురెడ్డి హాజరై వారికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు.ఆధార్ సర్వీసులతోపాటు సంబంధింత సర్వీసులను ప్రజలకు మరింతగా అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో యుఐడిఏ రీజనల్ అధికారి హైదరాబాద్ టెక్నికల్ అసిస్టెంట్ మేనేజర్ ఆధార్ సర్వీసులు,టెక్నికల్ సమస్యలు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్ర మంలో ఆధార్‌స్టేట్ కోఆర్డినేటర్ విద్యాసాగర్,నెల్లూరు జిల్లా కోఆర్డినేటర్ డి.నరసింహారావు పాల్గొన్నారు.